# వి. నవీన్ యాదవ్‌ను గెలిపించుకుంటాం..

- కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :





సోమాజిగూడ బూత్ కమిటీ కన్వెన్షన్ సమావేశంను శాలివాహనగర్ కమిటీ హాల్లో తెలంగాణ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా, సోమాజిగూడ డివిజన్ ఇంచార్జ్ రాష్ట్ర గ్రంథాలయల అధ్యక్షుడు రియాజ్ పాల్గొన్న సమావేశాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు వారితో పాటు వివిధ ఇన్చార్జి మంత్రులు, ఇంచార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే నెల 11వ( నవంబర్ 2025 ) తారీకు జరిగే ఉప ఎన్నికల్లో వి నవీన్ యాదవ్ ను గెలిపించు కునే దిశగా మేము కృషి చేస్తామని అన్నారు పోలింగ్ బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు, ఈ సమావేశంలో పాల్గొన్నారు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేశారు వనం శ్రీనివాస్ యాదవ్.

### కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న శ్రీకృష్ణ నగర్

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆదిలక్ష్మి

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :

గురువారం బి.ఆర్.ఎస్. పార్టీ ను వీడి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టి తీర్థం పుచ్చుకున్నారు. విషయానికొస్తే యూసుఫ్ గూడా డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) శ్రీకృష్ణా నగర్ ఏ బ్లాక్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మూడేళ్లు శ్రీనగర్ కాలనీ శ్రీవేంకటేశ్వర ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యురాలుగా, అమ్మ అని పిలిస్తే నేనున్నా అని పలికే ఆదిలక్ష్మి శాలివాహన నగర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఆదిలక్ష్మి తో పాటు సీనియర్ నాయకురాలు, అందర్నీ కలుపుకొని పోయే జలజ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారితోపాటు పాటు వెంకటేశ్వర రెడ్డి, బిజినేపల్లి కుమారి, అనిత, జలజ, రేణుక , తేజ కుమారి, మరి కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమం లో డిసిసి అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, తో పాటు ఇతర ఇంచార్జి మంత్రులు కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితు రాలై, యువ నాయకుడు కి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు టికెట్ ప్రకటించిన సందర్భంగా వారికి మద్ద తుగా కాంగ్రెస్ పార్టీలో చేరాను అని అన్నారు వచ్చే నెల (నవంబర్ 2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నిక లో నవీన్ యాదవ్ ను గెలిపించే దిశగా నా ప్రయత్నం ఉంటుందని అన్నారు.





## యాదగిరిగుట్ట దేవస్థానంలో వీరే చాణిక్యులు.. చిక్కడు దొరకడు

**డీఈవో భాస్కర్ శర్మ, ఏఈవో రఘు లపై ఏసిబి, విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించాలని డిమాండ్..**

**ఒకే కుటుంబం నుంచి నాలుగు ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వైనం..**

ఏ ఎం న్యూస్ ఓయూ:



యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతు అక్రమాలకు పాల్పడుతున్న ఏఈవో రఘు పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మొన్నటికి మొన్న దేవస్థానంలో జరిగిన చింతపండు దొంగతనం విషయంలో సమగ్ర విచారణ జరిపిన అధికారులతో కుమ్మక్కైన విషయం అందరికి తెలిసిందే అసలు దొంగను తపించి సంబంధం లేని వ్యక్తులపై కేసులు పెట్టారనే ఆరోపణలు స్థానికంగా గుప్పుమన్నాయి. అందుకు కారణం గోదాముల సరుకుల బాధ్యత పూర్తిగా ఏఈవో రఘుపై ఉంది. దానికి సంబంధించిన వివరాలు ఏఈవో రఘుకు మాత్రం తెలుసు ఆవిషయం మరిచిన అధికారులు సమగ్ర విచారణ చేయడంలో విఫలమైనారని స్పష్టమవుతోంది. సమగ్ర విచారణలో పాల్గొన్న అధికారులపై చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా ప్రయివేటు దేవస్థాన ప్రచారాన్ని చేస్తూ బినామీ పేర్లతో టెండర్లు, ఆర్థిక లావాదేవీలు జరుపుతూ కోట్ల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణంలో టన్నులకొద్ది రూపాలను ఉపయోగించారనే ఆరోపణలతో పాటుగా యాదగిరిగుట్ట దేవస్థానాని ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున ఆరోపణలతో పాటుగా గతంలో ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు స్వామి వారి కళ్యాణం జరిపి లక్షల రూపాయలు జేబులో నింపుకున్న ఉన్నతాధికారులు, ఏఈవో రఘుతో పాటు ఆలయ అర్చకుల పై విజిలెన్స్ అధికారులు దాడులు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



యాదగిరిగుట్ట దేవస్థానంలో డీఈవో పదవిలో కొనసాగుతున్న భాస్కర్ శర్మను తక్షణమే వేములవాడ దేవస్థానానికి బదిలీ చెయ్యాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం వేములవాడ దేవస్థానంలో డీఈవో పోస్టు ఖాళీగా ఉన్నందున మరియు యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇప్పటికె ఇద్దరు డీఈవో లు ఉన్నందున వేములవాడ దేవస్థానానికి బదిలీ చేయాలని అందుకు కారణం యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటివరకు ఇతర ఏ దేవస్థానాలకు బదిలీలు కాకుండా ఒకే చోట పాతుకుపోయి ప్రమోషన్ల మీద ప్రమోషన్లు తీసుకుంటూ లేని డీఈవో పదవి బాధ్యతలు స్వీకరించి బదిలీ కాకుండా తోటి ఉద్యోగస్తులపై అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కనుసైగలతో బెదిరింపులకు గురిచేస్తున్న పరిస్థితి కనబడుతోంది. అంతేకాకుండా దేవస్థానంలో బినామీ పేర్లతో టెండర్లలో బాగస్వాములుగా వ్యవహరిస్తు ఆర్థిక లావాదేవీలు జరుగుతున్న ఇలాంటి వ్యాఖ్యల వల్ల దేవస్థానానికి ఆర్థిక నష్టం కలుగుతుందని ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా వీరిద్దరి కుటుంబాల నుంచి నలుగురు, ముగ్గురు దేవస్థానంలో వివిధ పోస్టులలో విధులు నిర్వహిస్తున్నవారే మరియు డీఈవో అండదండలతో వారి సోదరులు డ్యూటీలు ఒక్క గంట మాత్రమే చేయడం గమనార్హం. ముఖ్యంగా విదేశాల్లో స్వామి వారి కళ్యాణం పేరుతో ఎంజాయ్ చేస్తూ దేవస్థాన ప్రతిష్టకు భంగం వాటిల్లేలా స్వామి వారి ఉత్సవ విగ్రహాలను కారులో సీటు బెల్టులు వేసి తిప్పడం ఆగమశాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఏఈవో రఘు మరియు డీఈవో భాస్కర్ శర్మ లపై ఏసిబి, విజిలెన్స్ అధికారులు సోదాలు చేసి దేవస్థానాని కాపాడాలని స్థానికులు తెలుపుతున్నాయి. అంతేకాకుండా ఒకే కుటుంబం నుంచి నాలుగు ఉన్నతమైన పదవుల్లో కొనసాగుతు ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్న వాటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని అంతేకాకుండా అధికారులను బుట్టలో వేసుకోవడంలో వీరిని మించిన వారు లేరు, ప్రతీదీ చాకచక్యంగా వ్యవహరించే చాణిక్యాలు వీరీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులకు వెంటనే యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలి

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాల యాల కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో గురు వారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ నాయ కులు డాక్టర్ ఈ. ఉపేందర్ మాట్లాడుతూ ఐదు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ వేతనాలు (బేసిక్, డీఏ, హెచ్ ఆర్ఏ, 3% ఇంక్రిమెంట్) వెంటనే అమలు చేయాలని ఆదేశించినప్ప టికీ, అధికా రులు ఇంకా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. యూజీసీ అర్హతలు కలిగి విశ్వవిద్యాలయాల్లో బోధన, పరిపాలనా బాధ్యతలు నిర్వరి_స్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను పక్కనపెట్టి నియామక ప్రక్రియ చేపడితే తీవ్ర ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. డాక్టర్ సనత్, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. న్యాయం జరిగే వరకు కోర్టుల ద్వారా పోరాటం కొనసాగి స్తామని తెలిపారు. డాక్టర్ రేష్మారెడ్డి, డాక్టర్ రాజేంద్రప్ర సాద్, డాక్టర్ అరుణ్, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రమేష్, డాక్టర్ రామలింగం, డాక్టర్ లింగం, డాక్టర్ తిరుపతి, డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

### 48మందిని రిజెక్ట్ చేయడం దారుణం

## సిఏఎస్ ప్రమోషన్లపై ఔటా ఆగ్రహం

ఏ ఎం న్యూస్ ఓయూ:

ఉస్మానియా యూనివర్సిటీ సిఏఎస్ (క్యారియర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్) ప్రమోషన్లలో విశ్వవిద్యాలయానికి చెందిన 48మంది అధ్యాపకులను రిజెక్ట్ చేయడం దారుణమని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (ఔటా) నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓయూలోని బోటనీ, జువాలజీ విభాగాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఔటా అధ్యక్షుడు డాక్టర్ మనోహర్ మాట్లాడారు.. ఇంటర్వ్యూలలో పనితీరు బాగాలేదని చెప్పి అధ్యాపకులను రిజెక్ట్ చేయడం సమంజసం కాదన్నారు. గడచిన 50 ఏళ్లలో ఇలాంటి రిజెక్షన్ ఉదంతం జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తమ అధ్యాపకులు, పరిశోధకులు కూడా ఈ జాబితాలో ఉండటం ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. అన్ని అర్హతలు ఉన్న అధ్యాపకులకు ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, ఓయూ వైస్‌చాన్సలర్‌ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సురేందర్ రెడ్డి,ప్రో. వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ వెంకట్ దాస్, ప్రొఫెసర్ రమేష్ బాబు, ప్రసర్ నాథనియెల్, డా. అరవింద్, ప్రొఫెసర్ శశికళ, డా. అపర్ణ, ప్రొఫెసర్ గంగాధర్, ప్రొఫెసర్ రామచందర్, ప్రొఫెసర్ కమలాకర్ పాల్గొన్నారు.

### పర్యాటకం - సుస్థిర అభివృద్ధికి నూతన మార్గాలు అనే అంశంపై

# ఓయూలో మూడురోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు

ఏ ఎం న్యూస్ ఓయూ:



ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రపంచ పర్యాటకం – సుస్థిర అభివృద్ధికి నూతన మార్గాలు అనే అంశంపై ఓయూలో మూడు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఠాగూర్ ఆడిటోరియంలో ఓయూ వాణిజ్య విభాగం నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు హాజరై ప్రారంభించారు. గౌరవ అతిథులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ మేధో సంపద నిర్మాణానికి వాణిజ్యశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం అందించిన కృషిని ప్రశంసించారు. సుస్థిర వృద్ధి కోసం పర్యాటకాన్ని సంస్కృతితో అనుసంధానం చేయడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తెలంగాణ నూతన పర్యాటక విధానం ఈ రంగాన్ని పునరుత్తేజితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఈ మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నుండి వచ్చే సలహాలు, సిఫార్సులను తీసుకుని విధానాల మెరుగుదలకు ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక ఆవిష్కరణలతో మేళవించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నమైన ఆర్ట్స్ కాలేజ్ భవనం వంటి వారసత్వ చిహ్నాలను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణ యొక్క సహజ సంపద – వృక్షజాలం, జంతుజాలం మరియు ప్రకృతి దృశ్యాలకు ఉన్న సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పర్యాటక రంగం వాటాను 15% నుండి 25%కి పెంచాలని సూచించారు. ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అధ్యక్షోపన్యాసం చేశారు. సమయానుకూలమైన, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంశాన్ని ఎంచుకున్నందుకు వాణిజ్యశాస్త్ర విభాగాన్ని అభినందించారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పర్యాటక రంగాన్ని పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఆధునిక జీవితంలో ఒత్తిడిని సంతృప్తిగా మార్చడంలో పర్యాటక పాత్ర గొప్పదని అన్నారు. పర్యాటకం అన్ని రంగాలనూ కలుపుకొనిపోతుందని పేర్కొంటూ, పర్యాటక అనుభవాలను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సు (AI), ఆటోమేషన్, ఆగ్మెంటెడ్ రియాలిటీ (AR), వర్చువల్ రియాలిటీ (VR) వంటి ఉద్భవిస్తున్న సాంకేతికతలను ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అలాగే, "బ్లెయిజర్" (Bleisure)— వ్యాపారం మరియు విశ్రాంతిని కలపడం పర్యాటక పరిశ్రమలో ఒక నూతన ధోరణిగా ఉద్భవిస్తోందని ఆయన వివరించారు. ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి తన ప్రసంగంలో నైపుణ్యాధారిత విద్య (Skill-based Education) యొక్క ప్రాముఖ్యతను, సుస్థిర జీవనోపాధిని ప్రోత్సహించడానికి పర్యాటక రంగం, దాని అనుబంధ రంగాలలో ఉపయోగించుకోని సామర్థ్యాన్ని వినియోగించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పుదుచ్చేరి విశ్వవిద్యాలయం, పర్యాటక అధ్యయన విభాగం ప్రొఫెసర్ & డీన్ ప్రొఫెసర్ వై. వెంకట్ రావు కీలక ఉపన్యాసం (Keynote Address) ఇచ్చారు. ఆయన ఒక విద్యాపరమైన చట్రాన్ని అందించి, భారతదేశంలో పర్యాటక భవిష్యత్తు గమనంపై అంతర్దృష్టులను పంచుకున్నారు. తన స్వాగతోపన్యాసంలో, ప్రొఫెసర్ డి. చెన్నప్ప తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని వివరించి, మూడు రోజుల విద్యాపరమైన చర్చలకు నాంది పలికారు. ప్రొఫెసర్ ఐ. శేఖర్ తన ప్రసంగంలో సదస్సులోని అంశాలను వివరిస్తూ, యూసీసీ&బీఎం ఏళ్లుగా సాధించిన మైలురాళ్లు, విజయాలను పంచుకున్నారు. ప్రొఫెసర్ ఎం. గంగాధర్ వాణిజ్యశాస్త్ర విభాగం 1945లో ప్రారంభమైనప్పటి నుండి దాని పరిణామాన్ని, వాణిజ్యం మరియు వ్యాపార రంగాలలో జ్ఞానం వృద్ధికి, వ్యాప్తికి అది చేసిన గణనీయమైన కృషిని తెలియజేశారు. ఈ సదస్సు నిర్వహణలో కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్ సీనియర్ ప్రొఫెసర్, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ కీలక పాత్ర పోషించారు.

### కార్పొరేటర్ దేదీప్య రావుతో

## ఇంటింటికి ప్రచారం చేసిన మాగంటి సునీత

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



ప్రచార ప్రచార పర్వంలో ఏ మాత్రం తగ్గకుండా ముందుకు దూసుకెళ్తున్నారు జూబ్లీహిల్స్ నియోజ కవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ని మాగంటి సునీత గోపీనాథ్. అలా ముందుకు సాగుతూ వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు ఏర్పాటుచేసిన ఇంటింటి ప్రచారం కార్యక్ర మంలో గురువారం పాల్గొన్నారు. మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి వారికి మద్దతుగా డివిజన్ పరిధిలోని మధురానగర్‌లో ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ,, మెట్టుగూడ కార్పొరేటర్ సునీత, కలిసి కాలనిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాగంటి సునీత గోపీనాథ్ ప్రజలతో మమేకమయ్యి, వారితో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ఇంటింటి ప్రచారంలో ప్రతిఇంటికి వెళ్లి వెళ్లి ప్రతి ఓటర్‌ని కలిసి అభ్య ర్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### లంకాల దీపక్ రెడ్డికి శుభాకాంక్షలు

## తెలిపిన బరిగల జ్ఞానేశ్వర్, వారి టీం

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



బిజెపి పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమితులైన లంకాల దీపక్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు, యూసఫ్ గూడ డివిజన్ కు చెందిన బరిగల జ్ఞానేశ్వర్, వారి టీం. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో పులి రామ్మోహన్, బడుగు సతీష్, నాగరాజ్, గణేష్ లు ఉన్నారు.

## వి. నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో నేను, నా టీం పాల్గొంటాం : రుబీనా..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ తరపున పనిచేస్తూ ముందుకు సాగుతున్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడ డివిజన్ శ్రీకృష్ణ నగర్ కు చెందిన రూబీన. ఆమె ఎ. ఏం న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గ రిపోర్టర్‌తో మాట్లాడుతూ 17 తారీకు (అక్టోబర్ 2025) శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.నవీన్ యాదవ్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా నేను, నా టీం ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటామని అన్నారు.

## నేడు సర్దార్ పటేల్ నగర్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కెపిహెచ్బి కాలనీలోని సర్దార్ పటేల్‌నగర్‌లో బసవతారకం ఇండో అమె రికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెస్ రీసెర్చ్ ఇన్స్టి ట్యూట్ సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు కేపీహెచ్బీ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి తెలియజేశారు. సర్దార్ పటేల్ నగర్ లో రోడ్డు నెంబర్ 20 ప్లాట్ నెంబర్ 127 లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిబిరం తన పర్యవేక్షణలో జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా స్త్రీ పురుషులందరూ ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# బిసి బంద్‌కు సగర సంఘం మద్దతు

**42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదు**

**సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర డిమాండ్**

ఏ ఎం న్యూస్ శేర్లింగంపల్లి :

తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, సగర సంఘం నాయకులు కేపీ వెంకటేష్ సగర, ఖాజా సగర, రాజు సగర, కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

## పి ఎ సి ఛైర్మన్ అరికెపూడి గాంధీకి శుభాకాంక్షలు వెల్లువ

ఏ ఎమ్ న్యూస్ శేర్లింగంపల్లి :



పిఏసి ఛైర్మన్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లకు చెందిన వివిధ నాయకులు సంక్షేమ సంఘాల ప్రతినిధులు అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం లో ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదినం శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూలబుకే అందజేశారు.



